విలేకరులు కావలెను

ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 11 ఏప్రిల్ 2025

# వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

- వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత డిమాండ్
- యూజేఏసీ రిలే నిరాహార దీక్షకు సంఘీభావం



అనంతపురం, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)
వక్ఫ్ సవరణ చట్టం-2025ను ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ అనంతపురంలోని టవర్‌క్లాక్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ (యూజేఏసీ) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

యూజేఏసీ రిలే దీక్షకు మద్దతు తెలిపిన వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంత కామెంట్స్ :

కేంద్రం ఇటీవల తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు పట్ల ముస్లిం సమాజంలో అనేక ఆందోళనలు, అనుమానాలు ఉన్నాయి. వాటిని నివృత్తి చేయకుండా ఏకపక్షంగా బిల్లులు ఆమోదించి అమల్లోకి తీసుకురావడం అత్యంత దారుణం. దీన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.

వక్ఫ్ సవరణ బిల్లును తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న యునైటెడ్ జేఏసీ (జాయింట్ యాక్షన్ కమిటీ)కి పూర్తిగా మద్దతిస్తున్నాం.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లౌకికవాదానికి కట్టుబడి ఉంటుంది.

వక్ఫ్ సవరణ చట్టాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

లోక్ సభ, రాజ్యసభలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పారీ వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసింది.

పార్లమెంట్‌లో టీడీపీ, జనసేన వక్ఫ్ బిల్లుకు మద్దతు ఇచ్చి బయట మాత్రం చిల్లర రాజకీయాలు చేస్తున్నాయి. దీన్ని పూర్తిగా ఖండిస్తున్నాం.

రాష్ట్రంలో వక్ఫ్‌బోర్డులో ముస్లిమేతరులను నియమించము అని చంద్రబాబు చెప్పే మాటల్లో విశ్వసనీయత లేదు.

అవకాశవాద రాజకీయాలకు కేరాఫ్ చంద్రబాబు

దేశం మతపరంగా ముక్కలు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

వక్ఫ్ సవరణ బిల్లును ఉప సంహరించుకోవాలి. ఈ విషయంలో ప్రధాని మోదీ పునరాలోచన చేయాలి.

2013లో కూడా వక్ఫ్‌చట్టానికి ఆనాటి యూపీఏ ప్రభుత్వం సవరణ తెచ్చింది. ఆ రోజు నేను కూడా ఎంపీగా ఉన్నా. 2013లో వక్ఫ్ బిల్లు సవరణలను నాటి బీజేపీ పెద్దలు ఎల్‌కే అద్వానీ, సుష్మాస్వరాజ్ కూడా సమర్థించారు. సవరణలకు పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదం పొందడానికి సహకరించారు. కానీ నేడు కేంద్రం తెచ్చిన వక్ఫ్‌బిల్లు సవరణల పట్ల దేశవ్యాప్తంగా ముస్లింలు ఆందోళన చేస్తున్నారు. అనేక పార్టీలు వ్యతిరేకించాయి.

తాజాగా చేసిన వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్‌లో ఏకాభిప్రాయం లేదు.

మతోన్మాద రాజకీయాలకు దేశంలో చోటు ఉండకూడదు.

# ఈనాడు విలేఖరి నుంచి ప్రాణ రక్షణ కల్పించండి



ఉరవకొండ , ఏప్రిల్ 10 (అనంత ప్రభ)
ఉరవకొండ ఈనాడు విలేఖరి స్వామి నుంచి తమకు ప్రాణహాని ఉందని తమకు రక్షణ కల్పించాలని భాధిత కుటుంబ సభ్యులు రాజకుమారి ఆమె భర్త ఆదినారాయణ పోలీస్ ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు. ఆస్తితగా దా విషయంలో తమపై కుటుంబ సభ్యులపై దాడి చేస్తున్నారని ఆరోపించారు. గతంలో దాడి చేయించారని ఇది రెండవసారి దాడి చేయించడం జరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు.
ఈనాడు పత్రిక ముసుగులో తన తమ్ముడు ఎర్రి స్వామి పోలీసులను అడ్డుపెట్టుకొని తమపై తమ కుటుంబ సభ్యులపై తరచూ దాడులకు పాల్పడుతూ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.
విడపనకల్ మండలం గాజుల మల్లాపురానికి చెందిన ఆదినారాయణ వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఆదినారాయణ తల్లిదండ్రులకు 6.70 ఎకరాల భూమి ఉంది. వీరి పెద్దన్న తమ్ముడు ఈనాడు ఎర్రిస్వామి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కుహనా యత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇందుకు ససేమీరా అన్నందుకు వాహనంలో పెద్ద ఎత్తున రాడ్లు, కర్రలు తీసుకుని వచ్చి గ్రామంలో నానా బీభత్సం సృష్టించారన్నారు. సామూహిక దాడి జరిగిందన్నారు దాడిలో ఎర్రి స్వామి వదిన, ఆదినారాయణ భార్య పై పాశవిక దాడి జరిగిందన్నారు. రాజకుమారిపై మారణాయుధాలతో దాడి చేయగా ఆమె సొమ్మసిల్లి నేలకొరిగింది. అడ్డు వచ్చిన ఆదినారాయణను చితకబాదారు. అంతటితో ఆగక అతని కుమారుని పై సైతఁ%శీ% పాల్పడ్డారు.
గొంతు వద్ద కుడి చేతికి, తొడల వద్ద తలపై బలమైన గాయాలయ్యాయి. బాధితులు వెంటనే ఉరవకొండ పోలీసులకు ఉప్పందించారు. వారు స్పందించలేదు. కారణాలు ఆరా తీస్తే గుంతకల్లు నేర సమీక్షా సమావేశంలో ఉన్నట్లు తెలిసింది. బాధితులు 108లో ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులకు వైద్య సిబ్బంది చికిత్స అందించారు. వైద్య సిబ్బంది పోలీసులకు సమాచారం చేరవేశారు. రాజకుమారి(విలేఖరి వదిన) పరిస్థితి విషమంగా ఉంది. ఉరవకొండ పోలీసులు నిష్పక్షపాతంగా కేసు నమోదు చేసుకొని,బాధ్యులను తక్షణమే అరెస్టు చేయాలని కోరుతున్నారు.
భవిష్యత్తులో ఉరవకొండ ఈనాడు విలేఖరి ఎర్రి స్వామి నుంచి తమకు ప్రాణహాని ఉందని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని అసాంఘిక కార్యకలాపాల సంఘటనలో పాల్గొన్న నిందితులను కఠినంగా శిక్షించాలని వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని భాధితులు ఆదినారాయణ అతని కుటుంబ సభ్యులు కోరారు.

# ప్రతి పక్షం బాధ్యతను ప్రభుత్వం గాలికి వదిలేసింది మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి

కూడేరు, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిపక్షం బాధ్యతను గాలికి వదిలేసిందని ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. వజ్రకరూరు మండల కేంద్రంలో గురువారం రోజున మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వై.విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భద్రతను ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని ఇందుకు మూడు రోజుల క్రితం సత్యసాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లిలో వైయస్ జగన్ పర్యటన నిదర్శనమని,వైఎస్ జగన్ సభకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది, అధికార పార్టీ నాయకులు మాట్లాడుతున్న తీరు ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు,వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో జరిగిన భద్రత ఏర్పాట్లపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతుందని,దేశంలోనే అత్యంత ప్రజాదరణ గల నాయకుడిగా వైఎస్ జగన్ గుర్తింపు ఉందని వైయస్ జగన్ వస్తున్నాడు అంటే ప్రజల స్వచ్ఛందంగా వేల సంఖ్యలో తరలి రావడం జరుగుతుందని వెల్లడించారు, ప్రభుత్వం జగన్ కు భద్రతను కల్పించడం కంటే,పర్యటనకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో రాకుండా పోలీసులు చేత అడ్డుకోవడానికి ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందన్నారు, వైయస్ జగన్ పర్యటనలో 400 కె.వి లైన్ల మధ్య హెలిప్యాడ్ ఏర్పాటు చేయడం జరిగిందని,దీనివల్ల అక్కడే ఉన్న ప్రజలు అనేక సందేహాలు, అనుమానాలు వ్యక్తం చేయడం జరిగిందని దీనిపై వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు, హెలిప్యాడ్ ఏర్పాటు చేసిన తీరు, స్థలాన్ని బట్టి చూస్తే అక్కడ ప్రజలను నియంత్రించడం సాధ్యం కాదని తెలుస్తుందని,హెలిప్యాడ్ సురక్షితమైన ప్రదేశంలో కాకుండా బహిరంగ ప్రదేశంలో ఏర్పాటు చేయడం అనేక సందేహాలను లేవదీస్తుందని,దీని బట్టి చూస్తే వైయస్ జగన్ భద్రతకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదని స్పష్టమవుతుందని వెల్లడించారు, పాపిరెడ్డిపల్లిలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ ప్రదేశాన్ని బట్టి అసాంఘిక శక్తులు కూడా అక్కడికి వెళ్లి వైయస్ జగన్ కు హాని తలపట్టే ప్రమాదం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు, హెలిప్యాడ్ వద్ద ఇన్చార్జిగా ఉన్న సీనియర్ డిఎస్పి అధికారి ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరించి ప్రజలను కంట్రోల్ చేయడంలో చేతులెత్తేశారని ఆరోపించారు, అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్ళ వల్ల పోలీస్ అధికారులు సమర్థవంతంగా పనిచేయలేకపోయారని వెల్లడించారు,ఉరవకొండ నియోజకవర్గం లో కూడా పోలీసుల చేత పాలన సాగించాలని చూస్తున్నారని,పోలీసుల చేత అనేకమందిపై ఒత్తిళ్లు చేసి ఇబ్బందులు గురి చేసినట్లు ఆరోపించారు,ఈ సమావేశంలో బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందు,ఉరవకొండ మండల కోఆర్డినేటర్ ఓబన్న,మైనార్టీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు ఉస్మాన్,యువజన నాయకులు శశాంక్ రెడ్డి,సర్పంచులు మోనాలిసా,జగదీష్,వజ్రకరూరు గ్రామ కమిటీ అధ్యక్షులు రవికాంత్ రెడ్డి,సీనియర్ నాయకులు రాకెట్ల బాబు,ప్యాపిలి కిష్ట,భరత్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి,బీమా,పట్టా కాజాపీరా, ప్రభుదాసు,దుగ్గలం వంశీ,ఎద్దాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు



# వర్క్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా నాలుగు వ రోజు దీక్ష శిబిరం లో పాల్గొన్న కోటేగంటి నబి రసూల్



తాడిపత్రి, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం ఈరోజు 10 4 2025 గురువారం ఉదయం నుంచి దీక్షా శిబిరం తాడిపత్రి పట్టణంలో నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం ప్రెసిడెంట్ డి భాషా (పెయింటర్) సెక్రెటరీ కడియాల పెద్ద హాజీ ట్రెజర్ కాకర్ల హుస్సేన్ గౌరవ అధ్యక్షులు మహమ్మద్ అలీ నసురుద్దీన్ తాటిచెర్ల బాబయ్య డి మహబూబ్ భాషా (అకౌంట్స్) కేసి సంజప్ప సంఘం ఫక్రుద్దీన్ కోటే నబి రసూల్ డి సిలార్ దస్తగిరి గౌరవ సలహాదారులు డి దస్తగిరి (నేతాజీ స్కూల్) జి నయీమ్ (పద్మ వాణి హై స్కూల్ నాగ పేరయ్య. ) డి రాజకులాయప్ప ఉపాధ్యక్షులు డి.కె హుస్సేన్ పీరా డి మహబూబ్ భాష మెకానిక్ దస్తగిరి డి అబ్దుల్లా డి బాబయ్య ఆర్ డి ఖాదర్ భాష కాకర్ల హుసేన్ అబ్దుల్ రజాక్ నరసింహులు (తెరన్నపల్లి) కబీర్ సాబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది. వారి ఆహ్వానం మేరకు వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు కు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం వద్ద సర్కార్ కాజీ సాహెబ్ హాయత్ భాష గురువులయ మైనార్టీ మత పెద్దలు సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోటే గంటి నబి రసూల్ మాట్లాడుతూ ఈరోజు న్యాయవాదులు (లాయర్స్) దీక్షా శిబిరం వద్దకు వచ్చి సంఘీభావం తెలుపుతూ మా మద్దతు ఏ అవసరం ఉన్న మేమున్నామని చెప్పడంతో చాలా సంతోషమైన విషయం అలాగే స్వర్ణకారుల షాపు వారు ర్యాలీతో దీక్షా శిబిరం వద్దకు రావడం వారు కూడా సంఘీభావం తెలుపుతూ మరియు స్వచ్ఛంద సేవా నాయకులు కులమత అతీతంగా అందరూ రావడం చాలా సంతోషంగా కార్యక్రమం జరిగినది మనమందరం పిల్లల భవిష్యత్తు బాగుండాలని రామ్ రహీమ్ జీసస్ అని ఆంధ్రప్రదేశ్ లో కుల మతాల అతీతంగా కలిసి ఉన్నాం కలిసి పోరాడుదాం అందరం చేయి చేయి కలిపి కలిసినట్టుగా పోరాడుదాం ఆయనతోపాటుఈ కార్యక్రమం నందు పట్టణ మైనార్టీ మత పెద్దలు నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సభ్యులు మైనార్టీ సోదరులు తో పాటుగా కార్పెంటర్ సంఘం ప్రెసిడెంట్ సభ్యులు స్వర్ణకారు లా షాపు వారు జేఏసీ వారు రాయల్ చెరువు నుండి మైనార్టీ నాయకులు బైక్ ర్యాలీతో రావడం సంఘీభావం తెలపడం ఆటోనగర్ లో వర్క్ షాప్ మెకానికులు అందరూ సభ్యులు కుల మతాల అతీతంగా పాల్గొనడం జరిగింది.

# పాదయాత్ర చేపట్టిన తమిళనాడు భక్తులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సాయం



అనంతపురం, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు కూటమి యమ్. యల్. దగ్గుపాటి కుటుంబ రామేశ్వరం నుంచి కాశీ వరకు పాదయాత్ర చేపట్టిన తమిళనాడు భక్తులకు ఎమ్మెల్యే దగ్గుపాటి తన వంతుగా సాయం అందించారు. 120 రోజుల పాటు సుదీర్ఘ పాదయాత్ర చేపట్టిన తమిళనాడు భక్తులు ఇటీవల అనంతపురం జిల్లాలోకి ప్రవేశించారు. అప్పటి నుంచి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వారికి అవసరమైన భోజనం, వసతి ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఇవాళ పాదయాత్ర అనంతపురంకి రావడంతో ఆయన నేరుగా వెళ్లి వారిని కలిశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సతీమణితో పాటు బంధువులు, ఆయన కార్యాలయ సిబ్బంది, పలువురు టిడిపి నాయకులు పాదయాత్ర చేస్తున్న భక్తులకు ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఇలా సాయం అందిస్తున్న దగ్గుపాటి కుటుంబానికి ఎప్పుడు మంచి జరగాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ 1983 నుంచి వీరంతా ప్రతి ఏడేళ్లకు ఓసారి ఇలా పాదయాత్ర చేయడం జరుగుతుందన్నారు. మొత్తం 2500 కిలోమీటర్లు పాదయాత్రగా వెళ్లడం అన్నది మామూలు విషయం కాదన్నారు. లోక కళ్యాణం కోసం చేస్తున్న ఈ యాత్రకు తన వంతు సహకారం అందించడం దేవుడు ఇచ్చిన అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే వారు 800కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారని.. ఇంకా 1700 కిలోమీటర్లు వెళ్లాల్సి ఉందన్నారు. మొత్తం 120 రోజులపాటు ఈ పాదయాత్ర సాగుతుందని వారికి అనునిత్యం భగవంతుడు అండగా ఉండి ముందుకు నడిపిస్తారని ఆయన ఆకాంక్షించారు. గతంలో నీలం సంజీవరెడ్డి ఉన్నప్పుడు అనంతపురం జిల్లాలో వీరికి ఇలాంటి సాయం అందించారని గుర్తు చేశారు. ఆ తర్వాత తనకు ఇలాంటి అవకాశం దక్కిందన్నారు. గతంలో ఎంపీపీగా ఉన్న సమయంలో కూడా వారు పాదయాత్ర చేస్తున్నప్పుడు ఇలానే భోజనం, వసతి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి గుర్తు చేసుకున్నారు. వారు ఏ ఆశయం కోసమైతే ఈ పాదయాత్ర చేస్తున్నారో అది నెరవేరే విధంగా దేశంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దగ్గుపాటి కోరుకున్నారు

# మంత్రి కొల్లు రవీంద్ర ని కలిసిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)
గౌరవ రాష్ట్ర ఎక్సైజ్, గనులు %ఆ% జియాలజీ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర గారు అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేశారు. అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంత్రి కొల్లు రవీంద్ర గారిని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే మరియు టిటిడి సభ్యులు ఎంఎస్.రాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. తదనంతరం జిల్లా విషయాలపై చర్చించడం జరిగింది.



AP 4PG 11 04 2025 THURSDAY qxp_Layout 1 11-04-2025 05:56 AM Page 2



## వమైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ను కలిసిన తాడిపత్రి గ్రానైట్ పరిశ్రమల యజమానులు



అనంతపురం, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)
నేడు అనంతపురం జిల్లాలోని ఐఎంఎల్ గోడౌన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎక్సైజ్, మైనింగ్ శాఖ మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర గారితో తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి గారు ఫోన్ చేసి తాడిపత్రి కి చెందిన నల్లబండలు మరియు గ్రానైట్ పరిశ్రమల యజమానులు కలిసి తమ పరిస్థితి వివరిస్తారు అని తెలుపగా అనంతపురం పట్టణంలో ని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఫ్యాక్టరీ ల యజమానులు కలిసి కొల్లు రవీంద్ర గారిని సన్మానించి నల్లబండలు మరియు గ్రానైట్ పరిశ్రమల స్థితిగతులు వివరించడం జరిగింది. విషయాలను సావధానంగా విని త్వరలో తాను కూడా తాడిపత్రి కి స్వ-యంగా వచ్చి ప్రత్యక్షంగా పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లబండలు మరియు గ్రానైట్ పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు

## శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయానికి నేమ్ బోర్డ్ బహుకరణ




కూడేరు, ఏప్రిల్ 10 (అనంతప్రభ )
కూడేరు మండలం కూడేరు గ్రామం నందు ఎంతో ప్రసిద్ధి చెందిన మహా పుణ్యక్షేత్రం శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి రథోత్సవాల సందర్భంగా జి ఆర్ టి జ్యువెలర్స్ అనంతపురం వారి తరఫున దక్షిణ భారతదేశంలో పేరుగాంచిన పుట్ట శిలలు రూపంలో వెలిసిన జోడి లింగాల శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానమునకు ఈనెల 12వ తారీకు శనివారం జరిగే రథోత్సవ%శీ% సందర్భంగా జి ఆర్ టి జువెలర్స్ అనంతపురం శాఖ వారు శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయం కూడేరు పేరు గల నేమ్ బోర్డును దేవాములయ ముఖద్వారము గోపురం పైన ఏర్పాటు చేయడం జరిగింది, గోవిందరాయ తంగ మలిగై. జి ఆర్ టి జ్యువెలర్స్ అనంతపురం శాఖ సంబంధించిన, నాగ రాజేందర్ రెడ్డి , రామకృష్ణ, కన దాసన్, శరవనన్, తెలిపారు

## ఇంటర్ విద్యార్థినీ వందన కు వినికిడి పరికరాలు అందజేసిన కేజీబీవీ పాఠశాల



ఆత్మకూరు, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలంలోని వివిధ పాఠశాలలలో విద్యను అభ్యసించుచున్న విద్యార్థి విద్యార్థినిలకు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సమగ్ర శిక్ష అనంతపురం వారు అందజేసినటువంటి ఉపకరణాలను వారి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా
ఆత్మకూరులో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని "వందన" వినికిడి లోపంతో బాధపడుతున్నది వందన కు వినికిడి పరికరాలను అందజేశారు. అదేవిధంగా చైతన్య పి. యాలేరు నందు రెండవ తరగతి విద్యనభ్యసించి ఉన్నాడు. ఈ అబ్బాయికి కూడా వినికిడి పరికరాలను అందజేశారు. ఒడ్డుపల్లి ప్రాథమిక పాఠశాల నందు ఐదవ తరగతి చదువుతున్న రితీష్ కుమార్ ఈ అబ్బాయి మానసిక వికలాంగుడు. ఈ అబ్బాయికి విద్యాభ్యాసానికి సంబంధించిన బోధనోపకరణాల కిట్టును అందజేయడం అయినది ఈ కార్యక్రమంలో రామాంజనేయులు మండల విద్యాధికారి 2, ఆత్మకూరు ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూదన , గురు రాజు, ఐ ఈ ఆర్ టి అరుణ కుమారి , షరీఫా సి ఆర్ టి జి రవి తదితరులు పాల్గొన్నారు

## పవన్ కళ్యాణ్ కుమారుడు త్వరగా కోలుకోవాలని జన సైనికుల ప్రత్యేక పూజలు....



కళ్యాణదుర్గం, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)
ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రెండవ కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ త్వరగా కోలుకోవాలని సంపూర్ణ ఆరోగ్యంతో క్షేమంగా ఇంటికి చేరుకోవాలని కళ్యాణదుర్గం జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు గురువారం కళ్యాణదుర్గం పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ పేరుమీద అర్చన చేయించి ప్రత్యేక పూజలు చేశారు మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్ లోని తాను చదువుతున్న పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటనలో మార్క్ శంకర్ కు కాళ్లకు చేతులకు తగిలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పరిస్థితుల్లో జన సైనికులు వీర మహిళలు మార్క్ శంకర్ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో క్షేమంగా ఇంటికి చేరుకోవాలని ఈ సందర్భంగా సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రార్థించారు ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్ జనసేన జిల్లా కార్యదర్శి లక్ష్మీనరసయ్య జనసేన ముఖ్య నాయకులు గంగరాజు కంబదూరు మండలఉపాధ్యక్షులు కదిరిదేవరపల్లి వెంకటేష్ నాయకులు మల్లాపురం అనిల్ కుమార్ శెట్టూరు మండల నాయకులు లక్ష్మంపల్లి లక్ష్మణ్ నవీన్ కుమార్ రుహుల జనసేన వీర మహిళ కదిరి దేవరపల్లి శ్రావణి తదితరులు పాల్గొన్నారు

## చీని చెట్లను నరికిన దుండగులు



కూడేరు, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని పి నారాయణపురం గ్రామంలో రైతు సాయి కృష్ణ జక్కా చౌడప్ప తిమ్మాపురం పొలంలోని సర్వే నంబర్ 136 లో 20.75 ఎకరాలలో పొలంలో హ్యాండ్స్ సంస్థ ద్వారా దాదాపు 775 చీనీ మొక్కలను పెంచుకొంటు సాగు చేస్తున్నారు. అయితే కొందరు దుండగులు అఘాయిత్యాలకు పాల్పడుతూ బుధవారం రాత్రి సాయి కృష్ణ పొలంలోని 775 చీని మొక్కలను నరికి వేయడం జరిగిందని రైతు సాయి కృష్ణ పత్రికా విలేకరులకు తెలియజేశారు. పొలంలో 775 మొక్కలను నరికి వేయడంతో జీవనాన్ని ఎలా కొనసాగించాలో అర్థం కాని పరిస్థితులలో బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

## శక్తి యాప్ పై విస్తృతంగా అవగాహన



పుట్టపర్తి, ఏప్రిల్ 10 (అనంత ప్రభ)
జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ, గ్రామాల కళాశాలలు, ఉన్నత పాఠశాలలు, ఆర్టీసీ బస్టాండ్ రైల్వే స్టేషన్ లో ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో శక్తి యాప్ పై అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి ఒక్క శక్తి డౌన్లోడ్ చేయిస్తూ వాటి వల్ల మహిళలకు బాలిక లకు ఎంతో భద్రత అని తెలియజేస్తున్నారు. వీటితో పాటు విద్యార్థులకు గుడ్ టచ్ - బెడ్ టచ్, సైబర్ నేరాలు పై జిల్లా పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.












## ఈ పండ్లు పేరేమిటో తెలుసా? కనిపిస్తే కచ్చితంగా తినాల్సిందే



మనకు సాధారణంగా మార్కెట్లో జామ, ఆపిల్, నారింజ, అరటి, పైనాపిల్ వంటి పల్లె ఎక్కువగా కనిపిస్తాయి. కాబట్టి వాటినే ఎక్కువమంది తింటూ ఉంటారు. కానీ కొన్ని అరుదైన పండ్లు కూడా మార్కెట్లో వస్తూ ఉంటాయి. వాటిని కూడా తినడం ముఖ్యమే. వాటిలో ఒకటి షాహ్‌టూట్. వీటినే మల్బరీ పండ్లు అని కూడా పిలుస్తారు. ఇవి జ్యూసీగా, మంచి సువాసనతో ఉంటాయి. రుచి కూడా అదిరిపోతుంది. ఆరోగ్యపరంగా కూడా ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో శతాబ్దాలుగా వీటిని వినియోగిస్తున్నారు. ఎరుపు, నలుపు, తెలుపు వంటి రంగుల్లో లభిస్తాయి.

మల్బరీ చెట్లు ఎక్కడపడితే అక్కడ జీవించలేరు. మోరేసే కుటుంబానికి చెందిన ఈ చెట్లు ఆసియా, యూరోప్, అమెరికాలోని సమశీతోష్ణ ప్రాంతాల్లో మాత్రమే పెరుగుతాయి. పండు చిన్నగా సున్నితంగా ఉంటాయి. ఈ పండులో విటమిన్ సి, ఐరన్, క్యాల్షియం, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. డైటరీ ఫైబర్, ఫ్లేవనాయిడ్లు కూడా అధికంగా ఉంటాయి. ఇవి తినడం వల్ల శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గుతుంది. ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది.

ఈ పండ్లలో ఉండే ఫ్లేవనాయిడ్లు, రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహకరిస్తాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుంది. ఈ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. కాబట్టి రోగనిరోధక శక్తిని పెంచేందుకు ఉపయోగపడుతుంది. వివిధ రకాల ఇన్ఫెక్షన్లు, వ్యాధులతో పోరాడటానికి ఇది సం-యపడుతుంది.



ఈ మల్బరీ పండ్లలో డైటరీ ఫైబర్ అధికంగా ఉంటుందని ముందే చెప్పుకున్నాం. దీనివల్ల జీర్ణక్రియ ఆరోగ్యకరంగా జరుగుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉన్న ఈ పండ్లు తినడం వల్ల శరీరంలో ఫ్రీ రాడికల్స్ ను అడ్డుకుంటాయి. చర్మాన్ని రక్షిస్తాయి. చర్మ సౌందర్యాన్ని కాపాడటంతో పాటు ఏజింగ్ లక్షణాలు త్వరగా రాకుండా అడ్డుకుంటాయి. అంటే ముఖంపై ముడతలు, గీతలు వంటివి రాకుండా నిరోధిస్తాయి.

ఈ పండ్లు నేరుగా తినవచ్చు. కొంతమంది మఫిన్లు, కేకులు వంటి వాటిలో కూడా వాడతారు. తియ్యటి రొట్టె తయారీలో కూడా ఈ మల్బరీ పండ్లను ఉపయోగిస్తారు. సలాడ్లు, స్మూతీలు చేయడానికి, జాములు తయారు చేయడానికి కూడా ఈ మల్బరీ పండ్లను అధికంగా ఉపయోగి-స్తారు.

కంటి ఆరోగ్యానికి మల్బరీ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. అధిక రక్తపోటుతో బాధపడే వారికి ఇవి వరంలాంటివి. మల్బరీ పండ్లు అనేక రకాల క్యాన్సర్ల రాకుండా అడ్డుకుంటాయి కా డా . రక్తంలోని చక్కెర స్థాయిలను కూడా ఇవి కంట్రోల్ చేస్తాయి.

## దగ్గుతో బాధపడుతుంటే కేవలం 10 నిమిషాల్లో ఇలా సిరప్‌ను ఇంట్లోనే తయారు చేసుకోండి



వాతావరణంతో పాటు వచ్చే రోగాల్లో ముఖ్యమైనవి జలుబు, దగ్గు, జ్వరం, అలెర్జీలు. వీటిలో అతి సాధారణంగా జలుబు, దగ్గు ఎక్కువ మందిని ప్రభావితం చేస్తాయి. మార్కెట్లో దొరికిన దగ్గు సిరప్‌లనే ఎక్కువ మంది వినియోగిస్తారు. అయితే పూర్వం ఈ దగ్గు సిరప్‌లు ఏవి ఉండేవి కాదు. వారు ఇంట్లోనే దగ్గుకు ఔషధాన్ని తయారు చేసుకొని తాగేవారు. కేవలం కొన్ని నిమిషాల్లోనే ఇది తయారైపోతుంది. ఎలాంటి సైడ్ ఎఫెక్టులూ ఉండవు. కాబట్టి సహజ పద్ధతిలో మీరు కూడా ఇంట్లోనే ఇలా దగ్గు సిరప్ తయారు చేసుకొని తాగితే మంచిది.

ఇంట్లోనే దగ్గు ఔషధం తయారీకి ఐదు పదార్థాలు కావాలి. తేనే, మిరియాలు, తులసి, అల్లం, నిమ్మకాయ వంటి వాటితో ఈ ఔషధాన్ని తయారు చేస్తారు. వీటన్నింటిలో కూడా విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో నొప్పిని, మంటను నయం చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను దూరం చేస్తాయి. చల్లని వాతావరణంలో వచ్చే వ్యాధులతో పోరాడుతాయి. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.

తయారీ ఇలా..
ఈ దగ్గు సిరప్ తయారు చేయడానికి ముందుగా కళాయిని స్టవ్ మీద పెట్టండి. ఆ కళాయిలో ఒక కప్పు నీరు, రెండు టేబుల్ స్పూన్ల అల్లం తరుగు, తరిగిన నిమ్మకాయ ముక్కలను వేయండి. మిశ్రమం సగానికి తగ్గేవరకు చిన్న మంట మీద మరిగించండి. తరువాత అర స్పూను మిరియాల పొడిని జోడించండి. అందులోనే నాలుగు తులసి ఆకులు వేసి మరిగించండి. తర్వాత స్టవ్ కట్టేయండి. గోరువెచ్చగా మారాక ఒక స్పూను తేనెను అందులో కలపండి. ఆ మిశ్రమాన్ని ఒక సీసాలో వేసి భద్రపరుచుకోండి. మూడు పూటలా భోజనం చేశాక ఒక టేబుల్ స్పూన్ ఔషధాన్ని తాగండి. ఇలా వారం రోజులపాటు ఈ ఔషధాన్ని సేవిస్తే దగ్గు సహజసిద్ధంగానే తగ్గిపోతుంది. సాధారణంగా వచ్చే దగ్గు అయితే ఈ ఔషధాలకు నయం అవుతుంది. ఈ ఔషధానికి దగ్గు నయం కాకుండా ఉంటే అది తీవ్రమైనదిగా పరిగణించవచ్.చు అప్పుడు వైద్యులను కలిసి అల్లోపతి మందులను వాడండి.

దగ్గు మందుల వల్ల తీవ్రమైన సైడ్ ఎఫెక్టులు వస్తున్నట్టు ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. కొన్ని దేశాల్లో కొన్ని రకాల దగ్గు మందులను నిషేధించారు. దానికి కారణం అందులో వాడుతున్న కొన్ని రసాయన సమ్మేళనాలే. ఇలా ఇంట్లోనే సహజసిద్ధంగా దగ్గు ఔషధాన్ని తయారు చేసుకుంటే, ఎలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవు. చెడు ప్రభావాలు పడవు. ఈ మందు మీకు సరిగా పనిచేయకపోయినా, దీనివల్ల కలిగే నష్టం మాత్రం ఉండదు. కాబట్టి ఒకసారి దగ్గుకు ఈ ఔషధాన్ని తయారు చేసుకొని వాడి చూడండి. మీకు దీని వల్ల దగ్గు తగ్గితే భవిష్యత్తులో అల్లోపతి మందులు వాడాల్సిన అవసరం ఉండదు.